# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



తిర్యాణి: బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్

- రాష్ట్రంలో కాంగ్రెస్ ఖతం
- మాజీ మంత్రి వేణుగోపాలచారి
- బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మితో కలిసి ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అవిడపు ప్రణయ్

ఆసిఫాబాద్,నవంబర్24: రాష్ట్రంలో కాంగ్రెస్ ఈ ఎన్నికలతో ఖాళీ అవుతుందని మాజీ మంత్రి వేణుగోపాల్ చారి అన్నారు. శుక్రవారం మండలంలోని బురుగూడ,గొల్లగూడ,తెనుగువాడ,ఈదులావాడ,సింగరావుపేట,రాహపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా మాట్లాడారు.రాష్ట్రంలో ఏ పార్టీలకు ప్రజలు అవకాశం కల్పించడం లేదన్నారు. బీఆర్ఎస్ అధ్వర్యంలో సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమం,అభివృద్ధికి ప్రజలు మద్దతు పలుకుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కేవాలం కేసీఆర్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటి పథకాలు ఆరు రోజులు కూడా అమలు చేయరని ఎద్దేవా చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞాప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్,మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్,సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

**● కోవ లక్ష్మిని గెలిపించాలని పచారం**

రెబ్బెన, నవంబర్ 24: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిథులు, నాయకులు ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వివరిస్తు ఎమ్మెల్యేగా కోవ లక్ష్మిని గెలిస్తే అభివృద్ధి మరింత జరుగుతుందని కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిథులు, కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

**● కోవలక్ష్మి గెలుపు కోసం కృషి చేయాలి**


ఆసిఫాబాద్,నవంబర్24ః యువత బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం వద్ద బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అవిడపు ప్రణయ్‌తో పాటు 150 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెడికల్ కళాశాల, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో బీసీ కులల్లోని వివిధ వర్గాలకు కమ్యూనిటీ హాల్స్,షెడ్లను నిర్మించామన్నారు.ఈ కార్యక్రమంలో పదీప్,తరుణ్,మోహన్, ప్రవీణ్,బుద్దజీ,సిద్దు, జెశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

**● గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం..**

జైనూర్ నవంబర్ 24: మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. శుక్రవారం మండలంలోని బాబుల్‌గూడ, కర్ణంగూడ, మాన్కుగూడ, గుడమమడ, పాట్నపూర్, లెండిజాల గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి కోవ లక్ష్మిని గెలిపించాలని కోరారు. తెరాస ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కనక ప్రతిభ, మెస్రం పార్వతీ బాయి, గెడం లక్ష్మి నరహరి, ఉప సర్పంచ్ సావిత్ర, బీఆర్ఎస్ మహిళా నాయకులు సుమిత్ర బాయి, మోతు బాయి, అనక శేశికల బాయి,సుశీల తదితరులు పాల్గొన్నారు.

**● తిర్యాణి మండలంలో..**

తిర్యాణి, నవంబర్ 24:ప్రజల హృదయాలోల్లో బీఆర్ఎస్ ప్రతిద్వనిస్తుందని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ అన్నారు. మండలంలోని ఉమ్మడి రోంపల్లి పంచాయతీ పరిధిలోని సుమారు 150 మందికి పైగా స్వచ్ఛందంగా శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి మళ్లీ పట్టం కట్టాలని కోరారు.  కేవలం పదేళ్లల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం అన్నీ రంగాల్లో ప్రగతిని సాధించిందన్నారు.కాంగ్రెస్ హయాంలో కటిక చీకట్లో మగ్గిన తెలంగాణను నేడు కేసీఆర్ వల్ల వెలుగు జిలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ ఎన్నికల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకుని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి సాధించుకుందామని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పిటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, రైతు బంధు మండలాధ్యక్షుడు శంకర్ గౌడ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంతరావు, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ, హన్మండ్ల, శంకరయ్య, కిలిశెట్టి శంకరయ్య, సామనపల్లి బ్రహ్మం,ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు,ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.



జైనూర్ : లేండి జాలలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు



రెబ్బెన లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని  ప్రచారం చేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న ఎస్పీ సురేశ్ కుమార్

## ఎన్నికలు శాంతియుత నిర్వహణకు కృషి చేయాలి

**● ఎస్పీ సురేశ్ కుమార్.**

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 24: ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి కృషి చేయాలని జిల్లా ఎస్పీ సురేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం, బెండరా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల విధులు, భద్రత చర్యలపై ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు సజావుగా నియమ నిబంధనలతో నిర్వహించేందుకు సీఆర్పీఎఫ్ అధికారులు, పోలీస్ అధికారులు కృషి చేయాలన్నారు. సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పాటించాల్సిన నియమాలను అయన వివరించారు.  కార్యక్రమంలో సిఆర్‌పిఫ్ కమాండెంట్ బిజేందర్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ బ్రజేంద్ర కుమార్, ఆసిఫాబాద్ డిఎస్పీ వెంకటరమణ, ఆసిఫాబాద్ సీఐ రాజు, వాంకిడి సీఐ శ్రీనివాస్, వాంకిడి ఎస్ఐ సాగర్, ఆసిఫాబాద్ ఎస్ఐ మహేందర్ పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ఆకాశదీపం పూజలు



గోలేటి  కోదండ రామాలయం లో ఆకాశదీపం పూజలు చేస్తున్న భక్తులు

రెబ్బెన, నవంబర్ 24: గోలేటిటౌన్‌షిప్ కార్మిక కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం భక్తులు ఆకాశ దీపం పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.  కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నెల రోజుల పాటు ఆకాశదీపం పైకి ఎత్తి పూజలు నిర్వహిండం ఆనవాయితీగా వస్తున్నది. ఈ సంవత్సరం కూడా కార్తీక పౌర్ణమి వరకు ప్రతి రోజు ఆకాశదీపం పూజలు నిర్వహిస్తామని ఆలయ అర్చకుడు సంతోశ్ శర్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## సృజనదేవికి డాక్టరేట్

ఆసిఫాబాద్,నవంబర్24ః బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న సృజనదేవి డాక్టరేట్ సాధించారు. శాతవాహన యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో పరిశోధనలో విశ్వవిద్యాలయ అధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగ ప్రసాద్ డాక్టరేట్‌ను ప్రకటించారు. సృజనదేవి ఏ స్టడీ ఆన్ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇన్ బ్యాంకింగ్ సెక్టర్ విత్ రిఫరెన్స్ టూ ఎస్‌బీఐ, హెచ్‌డీహెఫ్‌సీ బ్యాంక్స్ ఇన్ తెలంగాణ అనే అంశంపై సహాయ ఆచార్యులు డాక్టర్ మనోహర్ పర్యవేక్షణలో డాక్టరేట్ పూర్తి చేశారు.డాక్టరేట్ పొందిన ప్రిన్సిపాల్‌ను బోధన,బోధనేత సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు, కుటుంబసభ్యులు,బంధువులు,స్నేహితులు అభినందించారు.

# మెరుగైన వైద్య సేవలందించాలి

**● జిల్లా వైద్యాధికారితుకారాం భట్**

జైనూర్ నవంబర్ 24: ప్రభుత్వ దవాఖానకి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కుమ్రం భీం జిల్లా వైద్యాధికారి తుకారాం భట్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉషేగాం దవాఖానాను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలని కేసీఆర్ కిట్టు పంపిణీ వివరాలు తదితర విషయాలపై వైద్య అధికారులతో అడిగి తెలుసుకున్నారు. వైద్య ఉద్యోగులు స్థానికంగా ఉండి విధుల నిర్వహించాలని వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు రాజు, వినోద్ ,మలేరియా శా ఖ సబ్ యూనిట్ అధికారి గణేష్ జాదవ్, హెచ్ఇఓ జా దవ్ రమేశ్ హెల్త్ సూపర్వైజర్ లక్ష్మికుమారి, ఫార్మసిస్ట్ మంగల్, అసిస్టెంట్లు భరత్, జలపత్,వినోద్ పాల్గొన్నారు.

**● మెరుగైన వైద్యం అందించాలి**

కెరమెరి, నవంబర్ 24: ప్రభుత్వ దవాఖానలో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి తుకారాం భట్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ విధుల్లో సమయపాలన పాటించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి సరైన వైద్యం అందించాలని, ముఖ్యంగా ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం దవాఖానలో ప్రసవాల సంఖ్య బాగానే ఉందని, గర్భ నిర్ధారణ అయినప్పటి నుంచి మహిళలు పాటించాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పిస్తూ వారి ఆరోగ్యం శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆయన వెంట వైద్యాధికారి వినోద్ కుమార్, ఫార్మాసిస్ట్ ఖలీల్ హుస్సేనీతో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.



జైనూర్: రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి